క్లుప్తంగా

పీహెచ్‌సీ తనిఖీ


మాట్లాడుతున్న పెంచలయ్య

కలువాయి: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పెంచలయ్య మంగళవారం స్థానిక పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఆశా డే నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆశా కార్యకర్తలు తమ విధులు సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు, సలహాలు అందజేశా రు. వేసవిలో ఎండల నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ఆరోగ్యకేంద్రం రికార్డులు తనిఖీ చేశారు. డాక్టర్ రామకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

రాపూరు: మండలంలోని బొజ్జనపల్లిలో మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. షేపినాపి పీహెచ్‌సీ డాక్టర్లు సూర్యధర్మేంద్ర, సుదర్శనమ్మ రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని తెలిపారు. వైద్య నిపుణులు షానీనా, షాహినా, కంటి వైద్యనిపుణులు గురవయ్య, వెద్య సిబ్బంది లింగమూర్తి, వరదయ్య, నరసమ్మ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

19 నుంచి బ్రహ్మోత్సవాలు


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో మలోల

రాపూరు: పెంచలకోనలో ఈ నెల 19 నుంచి 25 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. వారు మంగళవారం నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలో మలోల ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఆర్డీవో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 16న పెంచలకోన ఆలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏసీ విజయసారథి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ ఈవో వెంకటేశ్వర్లు, ప్రదాన అర్చకులు సీతారామయ్యస్వామి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

గూడూరు రూరల్ : ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు గూడూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో మంగళవారం కండక్టర్ ఎస్.కె. ఏ.కె.జిలానీ, డ్రైవర్లు ఎ.పెంచలయ్య, ఎల్.హెచ్.రెడ్డి సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ డీఎం వెంకటేశ్వర్లు చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు.

పథకాలపై అవగాహన కల్పించాలి


సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో చర్చిస్తున్న జెడ్పీటీసీ యామిని, మహేంద్రరెడ్డి

గూడూరు రూరల్ : ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని గూడూరు జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊటుకూరు మహేంద్రరెడ్డి కోరారు. వారు మంగళవారం నెల్లటూరులో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పోల్ మేనేజ్‌మెంట్‌పై సమీక్షించారు. గత ఎన్నికల్లో మండలంలో వచ్చిన మెజార్టీ కంటే ఈ దఫా ఎక్కువ సాధించాలని సూచించారు. ప్రతి గడపకూ వెళ్లి వారు పొందిన లబ్ధిని వివరించి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా పోల్ మేనేజ్‌మెంట్ చేపట్టాలన్నారు.

మూడో రోజు 195 ఓట్ల వినియోగం

గూడూరు రూరల్ : గూడూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్లు మంగళవారం 195 పోల్ అయినట్టు రిటర్నింగ్ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. మొత్తం 2695 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా ఇప్పటి వరకు 2,296 ఓట్లు పోలైనట్టు పేర్కొన్నారు. బుధవారం కూడా పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకోవచ్చని సూచించారు.

పరామర్శ


స్థానికులతో మాట్లాడుతున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరి రూరల్ : మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి మంగళవారం వెంకటగిరి పట్టణంలోని 2, 3, 16, 21, 22, 24 వార్డుల్లో పర్యటించారు. ఇటీవల మరమణించిన వైఎస్సార్ సీపీ నేత నక్కా వెంకటేశ్వరరావు తండ్రి నక్కా వెంకటరమణయ్య, విశ్రాంత తహసీల్దార్ పాట్బీళ్ల పెంచలయ్య, ఆర్ఎంపీ సుబ్రమణ్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. జి వీరభద్రయ్య, జి కాళప్ప, వలికల సుధాకర్, యారాసి పద్మమ్మ, ఎస్‌డీ జైబు న్నీసా, పేనాటి సూర్యబాబు, ప్రముఖ వైద్యులు సంజీవ రాయుడు ఇళ్లకు వెళ్లి మాట్లాడారు. అమలూరు రాంప్రసాద్, పెరిమిడి షణ్ముగం, మైక్‌బాషా, దొంతు వెంకటేశ్వర్లు, బోడా సుబ్రమణ్యం, తమటం హనుమంతు ఆరోగ్య స్థితిగతులను ఆరా తీశారు. ఉపాధ్యాయనగర్‌లో తూపిలి జయానందం భౌతికదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆశీర్వదించండి.. వెంకటగిరిని స్మార్ట్‌గా తీర్చిదిద్దుతా

- పదేళ్లలో కురుగొండ్ల చేసింది శూన్యం
- నేను సమన్వయకర్తగానే 110 ఎకరాల్లో నగర వనం ఏర్పాటు చేశా
- రాష్ట్ర పండుగలా పోలేరమ్మ జాతర
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


వెంకటగిరి పట్టణంలో వైఎస్సార్‌సీపీ ప్రచారం నిర్వహిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి రూరల్ : నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే వెంకటగిరి పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతానని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం వెంకటగిరి రాజా వారసుడు సర్వజ్ఞకుమార యాచేంద్రతోకలిసి వెంకటగిరి పట్టణంలో ప్రచారం చేశారు. కాశీపేట కూడలి నుంచి రాజావీధి, మార్కెట్‌వీధి, అంజనేయస్వామి ఆలయం, పోలేరమ్మ ఆలయం మీదుగా పాతబస్టాండ్, తూర్పువీధి వరకు రోడ్ షో చేపట్టారు. ఆయన మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలో అభివృద్ధి కేవలం వెంకటగిరి రాజా వారసులు, నేదురుమల్లి కుటుంబాల వల్లే జరిగిందన్నారు. పట్టణ జనాభా 30 వేలు ఉన్నప్పుడే దూరదృష్టితో తన తల్లి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించారని తెలిపారు. మున్సిపాలిటీగా ఏర్పాటుచేసినట్టు తెలిపారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న కురుగొండ్ల రామకృష్ణ చెప్పుకోతగిన అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. కైవల్యా నదిని కబ్జా చేసిన ఘనత కురుగొండ్లకు దక్కుతుందన్నారు. ఆనం రామనారాయణరెడ్డి తన పీఏ కొడుకుతో టెండర్లు వేయించి నాసికరమైన పనులు చేపట్టారని దుయ్యబట్టారు. కమీషన్లు ఇవ్వలేదని కాంట్రాక్టర్లను వేధించి పనులను అడ్డుకున్నారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనుంజయరెడ్డి, నాయకులు కలిమిలి రామ్‌ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, జిల్లా సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, వైస్ చైర్మన్‌లు ఎస్ బాలయ్య, సిహెచ్ ఉమామహేశ్వరి, విప్ పి లక్ష్మి పాల్గొన్నారు.

సేవ చేసేందుకు మీ ముందుకు వచ్చాను

డక్కిలి: 'సేవ చేసేందుకు మీ ముందుకు వచ్చాను.


డక్కిలి: రామ్‌కుమార్‌రెడ్డిపై పూల వర్షం కురిపిస్తున్న స్థానికులు

ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశ్వీరదిస్తే ఐదేళ్లు నిరంతరం అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తాను'అని వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన దందవోలు, నడింపల్లి, డీఉప్పరపల్లి (గొల్లపల్లి), మాటుమడుగు గ్రామాల్లో ప్రచారం, రోడ్ షో చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, మాజీ మంత్రి రాజ్యలక్ష్మి బిడ్డగా మీ ముందుకు వచ్చానన్నారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి, బొలిగర్ల మస్తాన్ యాదవ్, కొడవలూరు ధనుంజయరెడ్డి, ఎంపీపీ జీ రాజశేఖర్, పార్టీ మండల కన్వీనర్ పీ జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, ఎం.పెంచలయ్య, ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, చిరంజీవిరెడ్డి, పద్మమ్మ, బి.భాస్కర్‌నాయుడు, డి.రమణయ్య, ఎస్.ప్రభాకర్, నారాయణ, పురుషోత్తం, గోపాల్, సుబ్బరాయులు, రామసుబ్బారెడ్డి, పి.దశరథరామిరెడ్డి, డి.జనార్దన్‌రెడ్డి, ఎం.నారాయణరెడ్డి. బి.కృష్ణ, మల్లికార్జునరెడ్డి తదిరతులు పాల్గొన్నారు.

16 నెలల్లోనే పలు అభివృద్ధి పనులు

తాను సమన్వయకర్తగా పనిచేసిన 16 నెలల్లోనే అనేక అభివృద్ధి పనులు చేపట్టానని నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి గ్రామ శక్తి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా చేశామన్నారు. 110 ఎకరాల్లో నగర వనం ఏర్పాటుచేసినట్టు గుర్తు చేశారు. రూ.102 కోట్లతో అమృత్ 2.0 ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుంచి ప్రత్యేక పైపులైన్లు ఏర్పాటుచేసి ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి సహకారంతో టిడ్కో ఇళ్ల నుంచి రాపూరు రోడ్డు క్రాస్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే 5 ఏళ్లల్లో వెంకటగిరి రూపురేఖలను మార్చి రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

నేడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రచారం

బాలాయపల్లి(సైదాపురం) : వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి బుధవారం బాలాయపల్లి మండలంలోని అలిమిలి, మన్నూరు, గొట్టికాడు, పాకపూడి, పిగిలాం, జయంపు గ్రామాల్లో ప్రచారం చేస్తారని ఆ పార్టీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి తెలిపారు.

త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ


త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మేరిగ మురళీధర్

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని సనత్ నగర్‌లో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్(త్రైత శకం–46)ను వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ త్రైత సిద్ధాంత భక్తులు వైఎస్సార్ సీపీకి మద్దతు ప్రకటించి పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత– ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక గూడూరు, నెల్లూరు, దుత్తలూరు, పొదలకూరు కమిటీల సభ్యులు ఎం.సి.సుధాకర్ ఆచారి, తస్లీమా, ప్రసాద్, పెంచల నరసయ్య, బట్టేపాడు నర్సారెడ్డి, కె.వి.రత్నం, ఎస్.కె.మహ్మద్‌బాషా, నరసింహ ప్రసాద్, సునీల్, సోమశేఖర్, కోటేశ్వరరావు, పద్మజ, నర్మద, శ్రీదేవి, కొండమ్మ, షకీలా, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే మహిళా సాధికారత


పారిచెర్లవారిపాలెంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ వెంకటరమణమ్మ, నాయకులు


తిక్కవరంలో ఏఎంసీ చైర్ పర్సన్ యమునమ్మ ప్రచారం

చిల్లకూరు : సీఎం జగనన్నతోనే మహిళా సాధికారత సాధ్యమని ఎంపీపీ తుపాకుల వెంకటరమణమ్మ, ఏఎంసీ చైర్‌పర్సన్ ఓడూరు యమునమ్మ తెలిపారు. వారు మంగళవారం పారిచెర్లవారిపాళెం, తిక్కవరం పంచాయతీల్లో ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కందలూరు మదన్ మోహన్‌రెడ్డి, వెందోటి చక్రపాణిరెడ్డి, జయశేఖరరెడ్డి, రవిచంద్రారెడ్డి, గారా మస్తానయ్య, గారా మాధవయ్య, రామయ్య, సన్నారెడ్డి మహేష్‌రెడ్డి, రామోహన్ రెడ్డి, నవీన్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, ఇస్మాయిల్, నూరుల్లా, రషీద్ పాల్గొన్నారు.

గూడూరు అభివృద్ధి కోసం మేరిగను గెలిపించండి

గూడూరు రూరల్ : గూడూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్‌ను గెలిపించాలని వైఎస్సార్ సీపీ నాయకుడు యద్దల నరేంద్రరెడ్డి కోరారు. ఆయన మంగళవారం ఎంపీపీ బూదూరు గురవయ్యతో కలిసి కొమ్మనేటూరు, తిరుపతిగారిపల్లి, రెడ్డిగుంట, తిరువెంగళాయపల్లిలో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే మరలా సీఎంగా జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించాలని, ప్రజలు ఆలోచించి మంచిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. 24 సొసైటీ అధ్యక్షుడు అట్ల శ్రీనివాసులురెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ బాబు రెడ్డి, గిరిధర్‌రెడ్డి, చెంచయ్య, ధనుంజయరెడ్డి, రమేష్, శివయ్య, కందలి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


గూడూరు : కొమ్మనేటూరులో ప్రచారం చేస్తున్న యద్దల నరేంద్రరెడ్డి, ఎంపీపీ గురవయ్య

కోటలో..

కోట: వైఎస్సార్ సీపీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కోట క్రాస్ రోడ్డు, ఎస్ఎల్‌జీసీ కాలనీలో మంగళవారం ఇంటింటికీ వెళ్లి 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్‌రెడ్డి, నల్లపరెడ్డి రవీంద్రారెడ్డి, సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ మొబీన్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా పథకాలు

గూడూరు రూరల్ : జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా పథకాలు అందాయని వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి తెలిపారు. ఆయన మంగళవారం గూడూరులోని 26వ వార్డులో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రీ చేయని విధంగా జగన్న అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందించారని గుర్తు చేశారు. ప్రజల ఆదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నాయకులు బాలకృష్ణంరాజు, అశోక్‌గజపతి రాజు, బుజ్జా మాధవ్, రామకృష్ణ, దామోదర్‌రాజు, దీప్తి తదితరులు పాల్గొన్నారు.


కోటలో ప్రచారం చేస్తున్న నాయకులు


ప్రచారం చేస్తున్న రేవంత్ చక్రవర్తి

జగన్ ప్రభుత్వంలోనే ఎస్టీలకు సముచిత స్థానం

వెంకటగిరి రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలోనే రాష్ట్రంలో ఎస్టీలకు సముచిత స్థానం లభించిందని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి గిరిజనులతో సమావేశమయ్యారు. గిజనులకు గుర్తింపు కార్డులు, ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. గిరిజన సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు తలపల చెంచు మల్లికార్జున్, మోపూరు అడయ్య, ఇండ్ల మల్లికార్జున్, ప్రభావతి, అంకయ్య, వెంకటాద్రి, మస్తాన్, విజయమ్మ పాల్గొన్నారు.

9 మంది వలంటీర్ల రాజీనామా

రాపూరు: మండలంలోని గుండవోలు సచివాలయాల్లో పనిచేస్తున్న 9 మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. పత్రాలను ఎంపీడీవోకు అందజేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన నాయకులు తమపై చేస్తున్న ఆరోపణలకు మనస్తాపం చెంది రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు.

వెంకటగిరి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- శాశ్వత అభివృద్ధి ప్రణాళిక విడుదల
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


ప్రణాళికను చూపుతున్న నేదురుమల్లి

వెంకటగిరి(సైదాపురం) : వెంకటగిరి పట్టణం, రూరల్ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారిస్తామని, ఇందులో భాగంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్టు వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. 15 ఏళ్ల క్రితం వెంకటగిరిలో నేదురుమల్లి కుటుంబం చేసిన అభివృద్ధి తప్పా ఇతర పనులు చేయలేదన్నారు. 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన ఆనం రామనారాయణరెడ్డి కమీషన్లకు కక్కుర్తిపడి పనులు చేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ప్రస్తుత జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అవుతారని తెలిపారు. ప్రజలు తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే వెంకటగిరి రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు మరో 150 యూనిట్స్ విద్యుత్ అదనంగా ఇప్పించేలా కృషి చేస్తానన్నారు. ఘోషా ఆస్పత్రి కాంపౌండ్‌లో స్పెషాలిటీ ఆస్పతిని నిర్మించి, అలాగే అక్కడే కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ కళాశాలలో కంప్యూటర్ అనుసంధానమైన కోర్సులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. పెట్లూరుకు వెళ్లే మార్గంలో రైల్వేగేటు వద్ద తిరుపతి ఎంపీ సహకారంతో ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సోమశిల – స్వర్ణముఖి లింక్ కెనాల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ ఇప్పించి రెండేళ్లలో పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. వెంకటగిరి చుట్టూ రెండు విభాగాలుగా అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. ఏర్పేడు– వెంకటగిరి రోడ్డును నాలుగులైన్లుగా మారుస్తామన్నారు. 110 ఎకరాల్లో టిడ్కో గృహాల వద్ద నగర వనం సర్వాసుసందరంగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. మున్సిపల్ క్లాంపెక్స్ మల్టిఫెక్స్ మాల్ ఆడిటోరియం నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రూ.3 కోట్లతో బీసీ భవనం నిర్మాణం చేపట్టడంతోపాటు రూ.636 కోట్లతో అల్తూరుపాడు రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వెంకటగిరి– కడపకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు నాడు తన తండ్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి ప్రణాళికలు రూపొందించారని, ఇందుకు సంబంధించి అధికారులతో చర్చించి సొరంగం ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. వెంకటగిరి సమీపంలో ఉన్న భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్‌ఏఎల్) సంబంధించి 700 ఎకరాలు ఖాళీ స్థలం ఉందని, ఈ ప్రాంతాన్ని ఇండస్ట్రియల్‌గా అభివృద్ధి చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నేదురుమల్లి కుటుంబం అంటే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలువనున్నట్లు తెలిపారు. మే 13న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించాలని అభ్యర్థించారు.

సంక్షేమ రథసారథిని మరోసారి ఆశీర్వదించండి


ప్రజలకు అభివాదం చేస్తున్న మేరిగ మురళీధర్

- వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్
- చిట్టమూరు మండలంలో విస్తృత ప్రచారం

చిల్లకూరు : సంక్షేమ రథసారథి సీఎం జగనన్నను మరోసారి గెలిపించాలని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన మంగళవారం చిట్టమూరు మండలం గునపాడు, గునపాటి పాళెం గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు లంచం లేనిదే పథకాలు అందించలేదన్నారు. సీఎం జగనన్న హయాంలో అర్హతే ప్రామాణికంగా వలంటీర్ల ద్వారా ఇంటికే పథకాలు అందించినట్టు గుర్తు చేశారు. మరోసారి పథకాలు అందాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, జెడ్పీటీసీ చిప్పల వెంకటయ్య, ఎంపీటీసీ ఫక్కీరయ్య, రఘునాథ్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రవీంద్రారెడ్డి, కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కండలేరు జలాశయం పరిశీలన

రాపూరు: మండలంలోని కండలేరు జలాశయాన్ని మంగళవారం తిరుపతి క్వాలిటీ కంట్రోల్ ఎస్‌ఈ వెంకటరమణయ్య పరిశీలించారు. జలాశయం పరిధిలోని హెడ్ రెగ్యులేటర్, రివిట్‌మెంట్, స్పిల్‌వే పనులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కండలేరు జలాశయం హెడ్ రెగ్యులేటర్ గేట్లు మరమ్మతులకు గురికావడంతో రిపేరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఇందుకు సుమారు రూ.కోటి ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. అలాగే జలాశయం లోపల ఉన్న రివిట్‌మెంట్ దెబ్బతినిందని, 7వ కిలోమీటర్ నుంచి 9.5 కిలోమీటర్ వరకు అలల తాకిడికి రాళ్లు లేచిపోయాయన్నారు. వాటి మరమ్మతులకు సుమారు రూ.13 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ఎన్నికల అనంతరం పనులకు టెండర్లు పిలిచి వర్షాకాలం వచ్చే సమయానికి పనులు పూర్తి చేస్తామన్నారు. స్పిల్‌వే పనులు వేగవంతం చేయాలని, నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం జలాశయంలో 7.043 టీఎంసీల నీరు ఉన్నట్లు తెలిపారు. ఆయన వెంట నెల్లూరు తెలుగు గంగ ఎస్‌ఈ ఎంవీ రమణారెడ్డి, కండలేరు, సోమశిల ఈఈలు విజయకుమార్‌రెడ్డి, మల్లికార్జున, డీఈ విజయరామిరెడ్డి, ఏఈ తిరుమలయ్య ఉన్నారు.

ముమ్మరంగా వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం


బాలాయపల్లి: ప్రచారం చేస్తున్న సర్వజ్ఞకుమార యాచేంద్ర


డక్కిలిలో ప్రచారం చేస్తున్న ఎస్వీబీసీ చైర్మన్ వీబీ సాయికృష్ణయాచేంద్ర


వెంకటగిరి 24వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి పట్టణంలోని 24వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కాభానుప్రియ, కాసర వెంకటసుబ్బయ్య, పెంచలయ్య, మస్తాన్, సుబ్రమణ్యం ప్రచారం చేశారు. పారవోలులో నేత బొలిగర్ల మస్తాన్‌యాదవ్, ఎంపీటీసీ సదారెడ్డి, పండురెడ్డి, మాధవరెడ్డి, నారాయణరెడ్డి, అనందయ్య, మురళీ, నారాయణ ప్రచారం చేశారు. బాలాయపల్లి మండలం మల్లెమాల, సంగవరం, ఊట్లపల్లిలో వెంకటగిరి రాజా వారసుడు సర్వజ్ఞ కుమార యాచేంద్ర, ఏఎంసీ మాజీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, కాసారం నీలకంతం, ఆవుల వెంకటేశ్వర్లు ప్రచారం చేశారు. పెరిమిడి, కడగుంట గ్రామాల్లో బాలాయపల్లి ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి ప్రచారం చేశారు. మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, మల్లయ్య, బొలిగర్ల పెంచలయ్య జయంపు పంచాయతీలో ప్రచారం చేశారు. గాజులపల్లిలో కాసారం నీలకతం, శేషారెడ్డి, వి శ్రీనివాసులురెడ్డి, వెంకటేష్, దాసరి కిరణ్, కాసరం వెంకటేష్, గురవయ్య, రమణయ్య, గున్నంరెడ్డి భాస్కర్‌రెడ్డి, శివాని సుధాకర్‌రెడ్డి, గంగాదేవి సురేష్, బూత్ రాజేంద్రప్రసాద్, చల్లా అవినాష్, ఏపూరు వెంకటకృష్ణయ్య, చిత్తూరు కోటేశ్వరరావు, వాన కాటయ్య, వీరేపల్లి సుధాకర్, పారు పుల్లయ్య ప్రచారం చేశారు. డక్కిలి మండలం కుప్పాయిపాళెం, లింగసముద్రం, వెంకటేశ్వరపురం, దేవులపల్లిలో వెంకటగిరి రాజా కుటుంబ సభ్యుడు, ఎస్వీబీ సీ చైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర ప్రచారం చేశారు.

సైదాపురంలో..

సైదాపురం : వైఎస్సార్‌సీపీ సంక్షేమ ప్రభుత్వానికి మరోసారి పట్టంకట్టాలని ఆ పార్టీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లురెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు కె మోహన్ రావు పిలుపునిచ్చారు. వారు మంగళవారం సైదాపురంలో ఇంటింటా ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ నేదురుమల్లి రామ్‌కుమారెడ్డి ఆశీర్వదించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శారద, నేతలు జక్కల శ్రీనివాసులు, సుధీర్, శివకుమార్, రమేష్, రామచంద్రారెడ్డి, రాఘవులు, మరళీరెడ్డి, సాంబయ్య, పెంచలయ్య, ఏకోలు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలవండి


రాపూరు: నవాబుపేటలో ప్రచారం చేస్తున్న నేతలు

రాపూరు: అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నకు అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. వారు మంగళవారం ఆంజనేయపురం, నవాబుపేట, కొత్తపేట తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. పార్టీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్‌బాషా, ఏటూరి మురళీమోహన్‌రెడ్డి శశిధర్‌రెడ్డి, చిన్నమస్తాన్, బాబు, సమయం రమణయ్య, పిచ్చిరెడ్డి, శివయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే ప్రజల సంక్షేమం

కలువాయి: వైఎస్సార్ సీపీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని జెడ్పీటీసీ బి.అనీల్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తాము ఇంటింటా ప్రచారం చేసిన సమయంలో ప్రజలు చూపిన అభిమానాన్ని చూస్తే వైఎస్సార్ సీపీకి మండలంలో 8 వేల ఓట్లు మెజారిటీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి, నాయకులు రోశిరెడ్డి, జిలానీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


పారవోలులో ప్రచారం చేస్తున్న మస్తాన్‌యాదవ్


బాలాయపల్లి: ప్రచారం చేస్తున్న ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి


సైదాపురంలో ప్రచారం చేస్తున్న నేతలు

క్లుప్తంగా

వైద్య సిబ్బందికి కిట్ల అందజేత



దీవీ సత్రంలో ప్రథమ చికిత్స కిట్లను అందజేస్తున్న వైద్యాధికారి చైతన్య

దొరవారిసత్రం: ఎన్నికల్లో పోలింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వర్తించే వైద్య సిబ్బందికి డీవీ సత్రం పీహెచ్‌సీలో మంగళవారం ప్రథమ చికిత్స కిట్లను స్థానిక వైద్యాధికారి చైతన్య అందజేశారు. ఎన్నికల సమయంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఓటర్లకు తగిన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశావర్కర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ సంపూర్ణమ్మ, పీహెచ్‌ఎన్ పద్మావతి, ఏఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఎంఎల్‌హెచ్‌పీ, సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయండి



సూరుపుఅగ్రహారం ఎస్సీ కాలనీలో మాట్లాడుతున్న దువ్వూరు

దొరవారిసత్రం: వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి నాయకులు, కార్యకర్తలను కోరారు. మంగళవారం రాత్రి సూరపుఅగ్రహారం, గొల్లపాళెం, పోలిరెడ్డిపాళెం తదితర గ్రామాల్లో దువ్వూరు నాయకులతో కలిసి పర్యటించి ఆయా ప్రాంతాల్లోని కార్యకర్తలతో మాట్లాడారు. జగనన్నను గెలిపిస్తేనే దీంతో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. ఆయన వెంట జెడ్పీటీసీ రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పురుషోత్తం, మండల నాయకులు మునస్వామినాయుడు, మనోహర్ ఉన్నారు.

ఈవీఎంల్లో బ్యాలెట్ పేపర్ అమరికలు

సూళ్లూరుపేట రూరల్ : ఈవీఎంలలో అసెంబ్లీ, పార్లమెంట్ సంబధించిన బ్యాలెట్ పత్రాలను అమర్చుతున్నారు. ఎన్నికల సిబ్బందికి ఈవీఎంలపై ముందుగా అవగాహన కల్పించి బ్యాలెట్ పేపర్ అమరికలపై వివరించారు. ఎన్నికల ఆర్వో చంద్రముని అన్ని విషయాలపై పరిశీలిస్తున్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్నారు. దీంతోపాటు వీవీ ప్యాడ్స్ సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా అన్ని పార్టీల సమక్షంలో ఆయా అభ్యర్థులకు సంబంధించిన గుర్తులను ఈవీఎంలలో బ్యాలెట్ పేపర్ అమర్చి ట్రయల్ ఓటింగ్ నిర్వహించి ఓటు వేసిన తర్వాత వీవీ ప్యాడ్స్‌లో వచ్చే గుర్తుల ముద్రణను పరిశీలిస్తున్నారు. దీనిపై ఎన్నికల సిబ్బందికి అన్ని విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు.

ఉచిత క్యాన్సర్ వైద్యపరీక్షలు

శ్రీకాళహస్తి: రాష్ట్రీయ సేవాసమితి వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పద్మశ్రీ డాక్టర్ గుత్తా మునిరత్నం మూడవ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పానగల్‌లో గల రాస్ మహిళా వాణి కార్యాలయంలో మంగళవారం ఉచిత క్యాన్సర్ మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అంతకు ముందు మునిరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంచాలకులు నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో క్యాన్సర్ మహమ్మారి అధికంగా ఉన్న నేపథ్యంలో ఆదిలోనే గుర్తించేందుకు ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు, రక్తపోటు, మధుమేహం, హెపటైటిస్–బి, నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు వెంకయ్యబాబు, రెడ్డికుమారి, మెహతాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

మేరి వృద్ధాశ్రమానికి దాతల చేయూత



అన్నదానం చేస్తున్న దాతలు

నాయుడుపేటటౌన్ : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న మేరి వృద్ధాశ్రమానికి మంగళవారం దాతలు చేయూత అందించారు. దివంగత విశ్రాంత డిప్యూటీ సీఈఓ ప్రభాకర్‌రావు జ్ఞాపకార్థంగా ఆశ్రమంలో ఫ్లోరింగ్ నిర్మాణానికి నగదు విరాళంగా అందించారు. ఆశ్రమంలో వృద్ధులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ప్రభాకర్ రావు సతీమణి, విశ్రాంత అధ్యాపకురాలు పెంచలమ్మ, ఆమె కుమారులు బాలాజి కిరణ్, మంజీర్ సృజన్ కుటుంబ సభ్యులు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బెన్ని, సునీత, మణి తదితరులు ఉన్నారు.

భక్తులకు అన్నదానం

శ్రీకాళహస్తి: పట్టణంలోని పీవీరోడ్డులో వెలసిన అంకాళమ్మ ఆలయం వద్ద మంగళవారం అమావాస్యను పురస్కరించుకుని నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేళ్లుగా ప్రతి అమావాస్యకు భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గోవర్ధన్‌రావు, యశ్వంత్‌రావు, ఉమేష్‌రావు, క్రాంతికుమార్, డాక్టర్ కృపానిధి, ఉపేంద్రరెడ్డి, రాఘవేంద్ర, సావిత్రి బాయి, మాధవ, సాయి, సుశీల, బాబు, వినీత్ రెడ్డి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదరికం పోవాలంటే జగనన్న రావాలి

- ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం
- సంక్షేమ రాజ్యం తెచ్చుకుందాం
- ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య





ఓజిలి: బీసీ కాలనీలో వృద్ధురాలి సమస్య తెలుసుకుంటున్న సంజీవయ్య, వాకాటివారికండ్రిగలో కిలివేటి సంజీవయ్యను ఊరేగిస్తున్న యువత

ఓజిలి: రాష్ట్రంలో పేదరికం పూర్తిగా పోవాలంటే జగనన్న మరోసారి సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య అన్నారు. మండలంలో మంగళవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. వాకాటివారికండ్రిగ, వెంకటరెడ్డిపాళెం, కొండవల్లిపాడు, రాజుపాళెం, ఓజిలి, పెదపరియ, చిలమానుచేను, భువనగిరిపాళెం, భట్లకనుపూరు, రాచపాళెం గ్రామాల్లో ప్రచారం చేశారు. సంజీవయ్య మాట్లాడుతూ, టీడీపీని నమ్మితే మళ్లీ జన్మభూమి కమిటీలు రాజ్యమేలుతాయని గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీలు, గద్దెనెక్కిన తర్వాత విస్మరించిన తీరును గుర్తు చేశారు. పథకాలు ఇంటికి రావాలంటే మళ్లీ జగనన్న రావాలని తెలిపారు. చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిసే, కూటమి కట్టి ఎన్నికలకు వస్తున్నారని దుయ్యబట్టారు. వాకాటివారికండ్రిగలో యూత్ అధ్యక్షులు పృథ్వి కుమార్, అనిల్‌కుమార్ యాదవ్ కలిసి సంజీవయ్యను సత్కరించారు. కొండవల్లిపాడులో సర్పంచ్ కొండూరు ప్రభాకర్‌రాజు, జమ్మల రవి గజమాలతో స్వాగతం పలికారు. ఎంపీపీ అరుణారెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ హరనాథ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, ఎంపీటీసీలు మీనాక్షి, నవీన్, సర్పంచ్ ప్రభాకర్‌రాజు, నాయకులు దేశిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ముమ్మడి సుబ్బారావుయాదవ్, గోవింధు సుధ, హంసవేణి, గోవింధయ్య, శారదమ్మ, సాయిరాం, దామోదర్‌రాజు, సంతోష్‌రెడ్డి, కాకాణి రవి, ఎస్సీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు చంద్రా, జానీబాషా, ఏఎంసీ డైరెక్టర్ కృష్ణయ్య, పోలయ్య, కే వెంకటసుబ్బరాజు, రాంప్రసాద్‌రాజు, యల్లంరాజు వెంకటరమణరాజు, సురేష్, గోపాలయ్య, నాగేశ్వర్‌రాజు, ఆదిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వైఎస్సార్ సీపీ ప్రచారం

దొరవారిసత్రం: నేలపట్టు, మైలాంగం, సూరపుఅగ్రహారం, ఏకొల్లు, పాళెంపాడు, ముచ్చలగుంట, కట్టువాపల్లి, పూలతోట, చవటకండ్రిగ తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి మళ్లీ జగనన్నను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్‌రెడ్డి, సర్పంచ్ రామయ్య, నాయకులు మునస్వామినాయుడు, సుధాకర్, గోపిరెడ్డి, రమణారెడ్డి, అనిల్‌కుమార్, మణి పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలవండి

నాయుడుపేటటౌన్: ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్న జగనన్నకు అండగా నిలవాలని, ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కిలివేటి సంజీవయ్య కుమార్తెలు డాక్టర్ కిలివేటి దివిజ, సౌజన్య నాయుడుపేటలో సుడిగాలి పర్యటన చేశారు. వారు మాట్లాడుతూ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగుతాయన్నారు. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను, అధికారంలోకి వచ్చిన ఆయన విస్మరించిన తీరును ఒకసారి గుర్తుకు తెచ్చుకుంటే, ఎవరూ ఆయన్ను నమ్మరని చెప్పారు. జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు నవరత్నాల ద్వారా పేద కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే ఆర్భాటం చేసే టీడీపీ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. టీడీపీకి అధికార దాహం తప్ప ప్రజాసేవపై ఆసక్తి లేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చేసిన అరాచకాలు, తమ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలు అందరికీ తెలుసని వివరించారు. ఈ ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీ వైపే ప్రజలుంటారన్న జగనన్న నమ్మకాన్ని నిజం చేయాలని కోరారు. స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపికతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి మోహన్‌రెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డిలు సంజీవయ్య కుమార్తెలతో కలసి పట్టణంలోని చంద్రబాబు కాలనీ, మహాలక్ష్మమ్మ నగర్‌లో పర్యటించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట కృష్ణా రెడ్డి, చంద్రమౌళి రెడ్డి, దార రవి, పాలేటి నాగార్జున, బెన్‌హర్ తదితరులు పాల్గొన్నారు.

కూటమిని చూసి మోసపోవద్దు

ప్రతిపక్ష పార్టీల కూటమి మాయలు చూసి మోసపోవద్దని సర్పంచ్ కొణిదిల విజయమ్మ ప్రజలకు సూచించారు. మండలంలోని చవట ఎస్సీ కాలనీ, పాళెంపాడు, బండారగుంట గ్రామాల్లో ఆమె ఇంటింటికీ వెళ్లి జగనన్నకు అండగా నిలవాలని కోరారు. ఎన్నికల్లో గెలిచేందుకు కూటమి పార్టీలు అమలుకాని మేనిఫెస్టోను ప్రజల ముందుకు తీసుకువచ్చి మోసం చేస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు గురుమూర్తి, సంజీవయ్యకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారలో నాయకులు నాగరాజు, సుధాకర్‌రెడ్డి, రమేష్ రెడ్డి, గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.



దీవీ సత్రం: ఎన్నికల ప్రచారంలో వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి







దీవీ సత్రం: కట్టువాపల్లి గ్రామంలో కర పత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు, నాయుడుపేట : చంద్రబాబు కాలనీలో ప్రచారం చేస్తున్న సంజీవయ్య కుమార్తెలు, ఓజిలి: పాళెంపాడులో ప్రచారం చేస్తున్న సర్పంచ్ విజయమ్మ

నారాయణవనంలో ఘనంగా భాష్యకార్ల ఉత్సవాలు



గ్రామోత్సవంలో భాష్యకార్లు

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరసామి ఆలయంలో పది రోజులపాటు భాష్యకార్ల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం భాష్యకార్లు తిరుచ్చిపై మాడవీధుల్లో విహరించారు. ఉత్సవాల్లో మంగళవారం ఉదయం సుప్రభాత సేవతో నిత్యపూజా కైంకర్యాలు జరిపారు. సాయంత్రం తిరుచ్చిపై భాష్యకార్లు మాడవీధుల్లో విహరించారు. ఆలయానికి చేరుకున్న ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీధర్‌భట్టాచార్య మాట్లాడుతూ విశిష్టాద్వైత్వాన్ని వ్యాప్తిలోకి తెచ్చిన వారిలో భాష్యకార్లు ప్రముఖులని అన్నారు.

కండలేరు జలాశయం పరిశీలన



కండలేరు జలాశయంలో రివిట్‌మెంట్‌ను పరిశీలిస్తున్న ఎస్‌ఈ వెంకటరమణయ్య

రాపూరు: మండలంలోని కండలేరు జలాశయాన్ని మంగళవారం తిరుపతి క్వాలిటీ కంట్రోల్ ఎస్‌ఈ వెంకటరమణయ్య పరిశీలించారు. జలాశయం పరిధిలోని హెడ్ రెగ్యులేటర్, రివిట్‌మెంట్, స్పిల్‌వే పనులను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ కండలేరు జలాశయం హెడ్ రెగ్యులేటర్ గేట్లు మరమ్మతులకు గురికావడంతో రిపేరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఇందుకు సుమారు రూ.కోటి ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. అలాగే జలాశయం లోపల ఉన్న రివిట్‌మెంట్ దెబ్బతిందని, 7వ కిలోమీటర్ నుంచి 9.5 కిలోమీటర్ వరకు అలల తాకిడికి రాళ్లు లేచిపోయాయన్నారు. వాటి మరమ్మతులకు సుమారు రూ.13 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ఎన్నికల అనంతరం పనులకు టెండర్లు పిలిచి వర్షాకాలం వచ్చే సమయానికి పనులు పూర్తి చేస్తామన్నారు. స్పిల్‌వే పనులు వేగవంతం చేయాలని, నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం జలాశయంలో 7.043 టీఎంసీల నీరు ఉన్నట్లు తెలిపారు. నెల్లూరు తెలుగు గంగ ఎస్‌ఈ ఎంవీ రమణారెడ్డి, కండలేరు, సోమశిల ఈఈలు విజయకుమార్‌రెడ్డి, మల్లికార్జున, డీఈ విజయరామిరెడ్డి, ఏఈ తిరుమలయ్య పాల్గొన్నారు.

నాడు–నేడు పనుల పరిశీలన



నాడు–నేడు పనులను తనిఖీ చేస్తున్న రామచంద్రారెడ్డి

ఏర్పేడు: మనబడి నాడు–నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సమగ్ర శిక్ష జిల్లా అధికారి, ప్లానింగ్ కో–ఆర్డినేటర్ రామచంద్రారెడ్డి ఆదేశించారు. మంగళవారం మండలంలోని వికృతమాల ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వివిద పాఠశాలల్లో నాడు–నేడులో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు వివరించారు. పనులన్నింటినీ ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని ఆయా ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నాడు– నేడు పనులు జిల్లా వ్యాప్తంగా చురుగ్గా సాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ మురళి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సుపరిపాలనకు ఓటేద్దాం



ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని కర పత్రాలు అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: జగనన్న సంక్షేమ సుపరిపాలన కోసం ఫ్యాను గుర్తుకు ఓటేద్దామని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మంగళవారం బంగారంపేట, రోసనూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ కరపత్రాలు అందించి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అదే టీడీపీకి ఓటేస్తే పేదలను పట్టించుకోకుండా జన్మభూమి కమిటీలకు ప్రజాధనాన్ని దోచి పెట్టిన పాలనను గుర్తు చేసుకోవాలని చెప్పారు. ప్రజలందరికీ ఈ విషయం తెలిసి చంద్రబాబును నమ్మకపోవడంతో, ఓటమి భయంతో అన్ని పార్టీలను కలుపుకొని ఎన్నికలకు వస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, నాయకులు అమరేంద్రరెడ్డి, రామకృష్ణంరాజు, మోహన్, సునీల్, నరేష్, సత్యనారాయణరాజు, రాఘవయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ



త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మేరిగ మురళీధర్

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని సనత్ నగర్‌లో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్(త్రైత శకం–46)ను వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ త్రైత సిద్ధాంత భక్తులు వైఎస్సార్ సీపీకి మద్దతు ప్రకటించి పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. తెలుగు నెలలు అనుసరించేందుకు వీలుగా తెలుగు తిథులతో ఆంగ్ల తేదీలను పొందుపరిచి తయారు చేసిన ఇలాంటి గొప్ప కాల సూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత– ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక గూడూరు, నెల్లూరు, దుత్తలూరు, పొదలకూరు కమిటీల సభ్యులు ఎం.సి.సుధాకర్ ఆచారి, తస్లీమా, ప్రసాద్, పెంచల నరసయ్య, బట్టేపాడు నర్సారెడ్డి, కె.వి.రత్నం, ఎస్.కె.మహ్మద్‌బాషా, నరసింహ ప్రసాద్, సునీల్, సోమశేఖర్, కోటేశ్వరరావు, పద్మజ, నర్మద, శ్రీదేవి, కొండమ్మ, షకీలా, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను సీఎం చేసుకునేందుకు సిద్ధం

నాయుడుపేటటౌన్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు అందరు సిద్ధం అంటూ నాయుడుపేటలో వైఎస్సార్ సీపీ ప్రచార ర్యాలీలో ప్రజలు వందలాదిగా తరలివచ్చి నినాదాలతో హోరెత్తించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి సారథ్యంలో డాక్టర్ కిలివేటి దివిజ, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణా రెడ్డితో కలసి మంగళవారం సాయంత్రం పట్టణంలో ప్రచారం చేశారు. పట్టణంలోని ఆర్ముగం నగర్‌లోని కేఆర్ఆర్ కార్యాలయం నుంచి ప్రచార ర్యాలీని ప్రారంభించారు. పలు కూడళ్ల వద్ద ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ టీడీపీతోపాటు దాని తోక పార్టీలు చెబుతున్న బూటకపు హామీలను నమ్మవద్దని ప్రజలను కోరారు. అన్ని వర్గాల సంక్షేమానికి బాసటగా నిలిచిన వైఎస్సార్ సీపీని గెలిపించుకుందామని చెప్పారు. కార్యక్రమంలో టీఎంఆర్ గ్రూప్ సంస్థల డైరెక్టర్ తంబిరెడ్డి మోహన్ రెడ్డి, దేవారెడ్డి విజయులు రెడ్డి, నాయకులు బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్య, చదలవాడ కుమార్, పేట చంద్రా రెడ్డి, గంధవల్లి సిద్ధయ్య, పాపాడి చంద్రా రెడ్డి, పగడాల శివ ప్రదీప్, దార రవి, నార్నేపాటి రవి శర్మ, మెస్ భాస్కర్ రెడ్డి, ఈదా రత్నశ్రీ, చిందేటి వెంకటేశ్వర్లు, కాలగంధ సునీల్, పాలేటి నాగార్జున, తేజ రెడ్డ, సాధు మోహన్, కే భావన్, కౌన్సిలర్లు రాయపు సరితా, షేక్ షబ్బీర్, కావేరిపాకం అశోక్, పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, కేఆర్ఆర్ యువసేన పాల్గొన్నారు.

అడుగడుగున నీరాజనాలు

పట్టణంలో నిర్వహించిన ర్యాలీకి అనూహ్య స్పందన లభించింది. ఆర్ముగం నగర్‌లోని కేఆర్ఆర్ కార్యాలయం వద్ద మొదలు పెట్టిన ర్యాలీ మార్కెట్ వీధి, ముకాంబాక వీధి, రామకృష్ణాపురం, దర్గా వీధి, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వీధి, రాజగోపాలపురం, పిళ్లారిగుడి వీధి, చిన్నదర్గా, గడియారం సెంటర్, బజారు ప్రధాన వీధుల మీదుగా ర్యాలీగా వెళ్లి ప్రచార యాత్ర ముగించారు. ప్రధాన కూడళ్ల వద్ద వ్యాపారులు, అభిమానులు, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. సంజీవయ్య కుమార్తె దివిజ ప్రజలతో మమేకమై ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలంటూ వినూత్నంగా ప్రచారం చేపట్టారు.





నాయుడుపేట: ప్రచార ర్యాలీలో కిలివేటి దివిజ, చైర్ పర్సన్ దీపిక, రాజారెడ్డి, ప్రజలకు అభివాదం చేస్తూ సాగిన ప్రచార ర్యాలీ

19 నుంచి పెంచలకోనలో బ్రహ్మోత్సవాలు



పెంచలకోన బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ మలోల

రాపూరు: పెంచలకోనలో ఈ నెల 19 నుంచి 25 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. వారు మంగళవారం నెల్లూరు ఆర్డీవో కార్యాలయంలో మలోల ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఆర్డీఓ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 16న పెంచలకోన ఆలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏసీ విజయసారథి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ ఈవో వెంకటేశ్వర్లు, ప్రధాన అర్చకులు సీతారామయ్యస్వామి పాల్గొన్నారు.